



# విభారె

## తెలుగు దినపత్రిక

## VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శనివారం 14-10-2023 సంపుటి : 06 సంచిక : 43 పేజీలు : 8 వెల : రూ 3-00

# ఘర్షణలతో ఎవరికీ ప్రయోజనం ఉండదు

### ఇజ్రాయెల్ సంక్షోభం వేళ మోదీ వ్యాఖ్యలు



అంతర్జాతీయ విశ్వాసానికి ఉన్న అడ్డంకులను తొలగించు కోవాలన్నారు. ఇజ్రాయెల్-హమాస్‌లమధ్యభీకర పోరు కొనసాగుతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీఈ కీలక వ్యాఖ్యలు చేశారు.రెండు దశాబ్దాల క్రితం (2001లో)భారతపార్లమెంటుపైజరిగినదాడిని ప్రధాని మోదీ ప్రస్తావిం చారు. సీమా ంతర ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటున్న భారత్.. వేల మంది అమాయక పౌరుల ప్రాణాలను కోల్పోయిం దన్నారు. ఉగ్రవాదం అనేది ఎంత పెద్ద సవాల్ అనే విషయాన్ని ప్రపంచం ఇప్పుడు గుర్తిస్తోందన్నారు. ఉగ్రవాదం ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా, అది మానవాళికి వ్యతిరేకమ ని స్పష్టం చేశారు.యావత్ ప్రపంచంఉగ్రవాదంతోఅతలాకుతల మైనప్ప టికీ,దానిఏకరూప నిర్వచనంపైమాత్రంఇప్పటికీఒప్పందం జరగలేకపో వడం శోచనీయమ న్నారు.ప్రపంచం నేడు ఎదుర్కొం టున్న ఘర్షణలు, వివాదాలతో ఎవ్వరికీ ప్రయోజనం ఉండదని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# చంద్రబాబు క్వాష్ పిటిషన్ విచారణ

### 17కు వాయిదా వేసిన సుప్రీం ధర్మాసనం

### అంగళ్ల కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు

న్యూఢిల్లీ/విజయవాడ,అక్టోబర్13 : అంగళ్లు కేసులో చంద్రబాబుకు ఊరట లభించింది. ఆయన ప్రమేయంతోనే ఘర్షణలు జరిగాయన్న కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు పెట్టిన కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఊరట లభించింది. ఈ కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. అన్నమయ్య జిల్లా అంగళ్లు వద్ద జరిగిన ఘర్షణల్లో చంద్రబాబు ప్రమేయం ఉందని పోలీసులు కేసు పెట్టారు. దీనిపై చంద్రబాబు ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నించారు. హైకోర్టులో పిటిషన్ వేశారు. దీనిపై గురువారం వాదనలు ముగిశాయి. రిజర్వ్ చేసిన తీర్పును ఈ ఇవాళ వెల్లడించింది న్యాయస్థానం. బెయిల్ షరుతుల్లో భాగంగా రూ.లక్ష పూచీకత్తు సమర్పించాలని ఆదేశించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తనను అరెస్టు చేసిన సందర్భంగా సీఐడీ అధికారులు ఎవరెవరితో మాట్లాడారు... ఎవరి నుంచి ఎలాంటి ఆదేశాలు వచ్చాయనే విషయంపై క్లారిటీ కోసం వారి కాల్ డేటాను భద్ర పరచాలని చంద్రబాబు ఏసీబీ కోర్టులో పిటిషన్ వేశారు. ఈ కేసు విచారణను న్యాయమూర్తి 18కి వాయిదా వేశారు. మరోవైపు చంద్రబాబు నాయుడు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. శుక్రవారం స్కిల్ కేసులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై సుప్రీంలో విచారణ జరిగింది. ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. జస్టిస్ అనిరుద్ధ బోస్ , జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం ముందు విచారణకు రాగా.. తదుపరి విచారణను వచ్చే మంగళవారం 17వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది.ఎఫ్ఐఆర్ రద్దు చేయాలన్న అంశంపై ఎంసీ గుప్తా కేసును రోహత్గీ ప్రస్తావించారు. 'చట్టం



అమలులో ఉన్నప్పుడు జరిగిన నేరాలకు పాత చట్టంలోని సెక్షన్స్ వర్తిస్తాయి. చట్టాన్ని రద్దు చేసినా.. వెనక్కి తీసుకున్నప్పటికీ నేరం జరిగినప్పటి చట్టమే వర్తిస్తుంది. కొత్త చట్టం అమలులోకి రాకముందే నేరం జరిగింది కాబట్టి సవరణ చట్టం ఈ కేసుకు వర్తించదు' అని రోహత్గి తెలిపారు. చంద్రబాబు తరపున సిద్ధార్థ లూథ్రా వాదిస్తూ.. 'కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు. స్కిల్ కేసు విచారణక్కు ÷బైర్‌నెట్ కేసుతో సంబంధం ఉంది. మరో కేసులో చంద్రబాబును 16న ప్రవేశపెట్టేందుకు వారంట్ తీసుకున్నారు. కేసులపై కేసులు పెట్టి మమ్మల్ని సర్కస్ ఆడిస్తున్నారు' అని అన్నారు. ఇక్కడ కూడా 17 ఏను ఛాలెంజ్ చేస్తున్నారా అని లూథ్రాను జస్టిస్ త్రివేది ప్రశ్నించగా. అవును.. 17ఏ ప్రతిచోటా వర్తిస్తుందని లూథ్రా తెలిపారు. ఫైబర్ నెట్ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ తరువాత చేస్తామన్న ధర్మాసనం పేర్కొంది. 17 ఏ పూర్తి స్థాయి రక్షనేమీ కాదని... అది కేవలం చిన్న పాటి రక్షణెళి అని.. కేసుపెట్టే అధికారమే పోలీసులకు లేనప్పుడు కేసు ఎల్గా ÷ల్ చేస్తారని జస్టిస్ బోస్ ప్రశ్నించారు. అధికార విధులు నిర్వర్తించడమంటే అవినీతికి పాల్పడటం కాదు కదా అని ముకుల్ రోహత్గి తెలిపారు. అవినీతికి పాల్పడినప్పుడు చట్ట నిబంధనలు వర్తించవు కదా అని అన్నారు. అధికార విధుల నిర్వహణ ముసుగులో అవినీతికి పాల్పడే పరిస్థితి ఉండకూడదు కదా? అని ప్రభుత్వ తరపు న్యాయవాది ప్రశ్నించారు. చట్ట సవరణ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. కేసు పాతదే అంటారు.. అంతే నా? అని జస్టిస్ త్రివేది ప్రశ్నించారు. చట్టసవరణ ముందు కేసు కాబట్టే 17ఏ వర్తించదని తన వాదన అని ముకుల్ రోహత్గి చెప్పుకొచ్చారు. 17ఏ అనేది పుట్టక ముందే నేరం జరిగింది కాబట్టి ఈ కేసుకు చట్టసవరణ వర్తించదని అన్నారు. 2018 జులైలో చట్టసవరణ జరిగిందని.. 2014, 2015 కేసులకు బెనిఫిట్ ఆఫ్ డౌట్ కింద పరిగణించలేము కదా అని అన్నారు. సంబంధించిన నిర్ణయానికి తనకు సంభం దం లేదన్న చంద్రబాబు 17ఏ వర్తింపజేయాలని కోరడం పరస్పర విరుద్ధమని ముకుల్ చెప్పుకొచ్చారు.తనకు సంబంధం లేదని చంద్రబాబు చెబుతున్నా తనే నిర్ణయం తీసుకున్నారని సీఐడీ ఆరోపిస్తుంది కదా..17ఏ రక్షణను ఆయన కోరు తున్నా రని జస్టిస్ బోస్ తెలిపా రు.

# జగనన్న ఆరోగ్య సురక్షతో రోగులు పూర్తి స్థాయిలో సంతృప్తి చెందాలి: సీఎం జగన్



తాడేపల్లి: వైద్య, ఆరోగ్య శాఖ పై ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలోజరిగిన ఈ సమీక్షలోజగనన్నఆరోగ్య సురక్ష సహా పలు అంశాలపై సంబంధిత అధికారులతో వైఎస్ జగన్ చర్చించారుఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్షపై వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటి వరకూ1,22,69,512 కుటుంబాలపై సర్వే చేసినట్టు అధికారులు తెలిపారు. సీఎం జగన్ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో రోగులు పూర్తిస్థాయిలో సంతృప్తి చెందాలని తెలిపారు. పేషెంట్లకు అందుతున్న సదుపాయాలు మెరుగ్గా ఉండాలని అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు .హెల్త్ క్యాంపులను నిర్వహించడమే కాదు, వారి ఆరోగ్యం బాగు అయ్యేంతవరకూ చేయిపట్టుకుని నడిపించాలని సీఎం జగన్ పేర్కొన్నారు. చికిత్స అనంతరం వాడాల్సిన మందు ల విషయంలో అవి ఖరీదైనా సరే వారికి అందించాలన్నారు. ప్రతీ నెలకు మండలంలో నాలుగు సచివాలయాల్లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని తెలిపారు. రోగుల సంతృప్తి, క్యాంపుల్లో సదుపాయాలు, రోగులకు చేయూత నందించడం, ఆరోగ్య సురక్ష కార్యక్రమంమీద అవగాహన ఈ 4 అంశాలమీద తప్పనిసరిగా సమీక్ష చేసుకోవాలని అధికారులను ఆదేశించారు.సీఎం జగన్ ఇంకేం మాట్లాడారో ఆయన మాటాల్లోనే.. ఆరోగ్య సురక్ష మీద ప్రతి వారం క్రమం తప్పకుండా నా దగ్గర సమీక్షలు చేయాలి. ప్రతి ఒక్కరి ఫోన్‌లో కూడా ఆరోగ్య శ్రీయాప్‌ని డౌన్లోడ్ చేయాలి. దీని వల్ల పర్యవేక్షణ మరింత సులభతరం అవుతుంది.అలాగే దివ్యాంగులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలోనూ మార్పులు రావాలి.నిపుణులైన వైద్యులు ఆరోగ్య సురక్షా శిబిరాలకు వస్తున్నప్పుడు అక్కడే వీరికి సర్టిఫికెట్లు జారీచేయాలి.తిరుపతి తరహాలోనే చ్నిపిల్లల కోసం అత్యాధునిక ఆస్పత్రిని విజయవాడ-గుంటూరు, విశాఖప ్ట్నంలలో ఏర్పాటుకు వెంటనే చర్య లు తీసుకోవాలి.ప్రకాశం జిల్లాలో కూడా కిడ్నీ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి.

## ఇజ్రాయెల్ దాడుల్లోనే.. 13 మంది బందీలు మృతి: హమాస్

గాజా: ఇజ్రాయెల్ పై మెరుపు దాడులకు దిగిన హమాస్ మిలిటెంట్లు.. విదేశీయులు సహా 150 మంది పౌరులను బందీలుగా తరలించుకుపోయిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే వారిని విడిపించుకునే దిశగా ఇజ్రాయెల్ ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్, ఇంధన సరఫరాలు నిలిపేసింది. గాజాపై భీకర వైమానిక దాడులు జరుపుతోంది. అయితే, ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో ఆయా చోట్ల దాదాపు 13 మంది బందీ లు మృతి చెందినట్లు హమాస్ ప్రకటించింది. వారిలో విదేశీయులు కూడా ఉన్నట్లు వెల్లడించింది.'గత 24 గంటల వ్యవధిలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు దాడులకు పాల్పడిన అయిదు ప్రాంతాల్లో విదేశీయులు సహా 13 మంది బందీలు మృతి చెందారు' అని హమాస్ మిలిటరీ విభాగం వెల్లడించింది. అయితే, వారి జాతీయతను వెల్లడించలేదు. ఇజ్రాయెల్ సైతం ఈ ప్రకటనపై స్పందించాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. బందీలను విడిపించుకునేందుకుగానూ ఇజ్రాయెల్ ప్రస్తుతం గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతోన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉత్తర గాజాలో ఉన్న 11 లక్షల మంది పాలస్తీనా పౌరులు 24 గంటల్లో ఆ ప్రాంతాన్ని వీడాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది. అయితే, ఈ ఆదేశాలను ఐరాస ఖండించింది.

# మండల స్థాయి స్పందనకు 45 దరఖాస్తులు

### జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13:-జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదులకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానంది మండల కేంద్రంలోని తాశీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ పుల్లయ్య ఇతర జిల్లాధికారులు దరఖాస్తుదారుల నుండి అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ స్పందన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను సూచించారు. మహానంది మండలంలో రీఓపెన్ అయిన కేసులు 33 ఉన్నాయని... ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో పరిష్కరించకపోవడం వల్లే మళ్ళీ మళ్ళీ రీఓపెన్ అవుతున్నాయన్నారు. ఇక్కడికి వస్తున్న సమస్యలన్నీ మండల స్థాయిలో పరిష్కరించే సమస్యలే వున్నాయని స్థానిక అధికారులే పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ప్రతిరోజు సచివాలయాల్లో 3 నుండి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడంతోపాటు మండల స్థాయిలో కమిటీలు ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలన్నారు.






రెవెన్యూ సర్వీసులకు సంబంధించి అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది కోఆర్డినేషన్ చేసుకుని నిర్దేశిత కాల పరిమితిలోగా పరిష్కరించాలన్నారు. మండల స్థాయి స్పందనలో కొన్ని వినతులు- పుణ్యక్షేత్రమైన మహానంది నుండి అగ్రికల్చర్ కాలేజీ వరకు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు ఛిద్రమైనందని మరమ్మతులు చేయించవలసిందిగా మండల జర్నలిస్టులు కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు.మహానంది మండల కాపురస్తురాలైన మాధవి తనకి ఒంటరి మహిళ క్రింద పెన్షన్ 200 రూపాయల నుండి 2250 రూపాయల వరకు వచ్చేదని... ప్రస్తుతం ఒంటరి మహిళ పెన్షన్ నిలిపివేసిన కారణంగా కుటుంబ పోషణ చాలా భారమైందని కావున తనకు ఒంటరి మహిళ పెన్షన్ ఇప్పించి నా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో జగనన్న కాలనీలో మంజూరు చేసిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రెండు మూడు ప్లాట్లు ఉన్నాయని మరియు గతంలో కూడా ప్లాట్లు ఉన్న వారు కూడా ప్లాట్లు× పొందారని... మాకు ఎలాంటి ప్లాట్లు లేవు.. ప్లాట్లు లేని వాళ్ళము చాలా మంది వున్నామని, మాపై దయవుంచి మాకు ప్లాట్లు వచ్చేలా తగు న్యాయం చేయగలరని కోరుతూ అబ్బీపురం గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించారు.మహానంది మండలం చెంచులక్ష్మి గూడెం ప్రజలు తెలుగుగంగ ప్రధాన కాలువ బర్రెల బ్రిడ్జి సమీపంలో 11 సంవత్సరాలుగా 66 కుటుంబాలు జీవనం సాగిస్తున్నామని.. త్రాగునీటి సమస్యపై కలెక్టర్ గారికి మొర పెట్టుకోగా మాకు నీళ్ళ టాంక్ మంజూరు చేశారని... టాంక్ పనులు ప్రారంభిస్తుంటే అటవీ శాఖాధికారులు నిర్మాణాన్ని అడ్డుకుని పనులను నిలిపివేస్తున్నారని కావున మాపై దయవుంచి మా సమస్యను పరిష్కరించి త్రాగునీటి టాంక్ నిర్మాణ పనులను ప్రారంభించాలని కోరుతూ చెంచులక్ష్మి గూడెం ప్రజలు జిల్లా కలెక్టర్ కు దరఖాస్తును సమర్పించుకున్నారు. మండల స్థాయి స్పందన కార్యక్రమంలో 45 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# మంజులమ్మ భౌతిక కాయానికి సీఎం కేసీఆర్ నివాళి

నిజామాబాద్: మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని సీఎం కేసీఆర్ పరామర్శించారు. ప్రశాంత్‌రెడ్డి తల్లి వేముల మంజులమ్మ(76) అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో గురువారం మధ్యాహ్నం కన్నుమూశారు.ఈ క్రమంలో ఇవాళ మంత్రి స్వగ్రామం నిజామాబాద్ జిల్లా వేల్పూర్‌కు వెళ్లిన సీఎం కేసీఆర్.. మంజులమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. సీఎం వెంట స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ జోగినపల్లి సంతోశ్ కుమార్, మంత్రులు శ్రీనివాస్ గౌడ్, ఇంద్రకరణ్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత, జిల్లా ఎమ్మెల్యేలు ఉన్నారు.మంజులమ్మ భర్త వేముల సురేందర్‌రెడ్డి తెదేపా హయాంలో నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఛైర్మన్‌గా, తెరాస(ప్రసుత భారాస) రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. 2016లో ఆయన మృతి చెందారు. మంజులమ్మకు ప్రశాంత్‌రెడ్డితో పాటు మరో కుమారుడు శ్రీనివాస్(అజయ్)రెడ్డి, కుమార్తె రాధిక ఉన్నారు.



# సంపాదకీయం

శనివారం 14-10-2023

## అదుపులో ద్రవ్యోల్బణం...

దేశవ్యాప్తంగా జరుపుకునే అతి పెద్ద పండుగల్లో ఒకటైన దసరా మరికొన్ని రోజుల్లోనే ఉంది. ఆ తర్వాత దీపావళి వస్తుంది. ఈ పండుగల సమయంలో ఇంటింటా పిండివంటల ఘుమఘుమలు ఉంటాయి. పండుగ ప్రత్యేక వంటల వల్ల వంట సరుకులకు డిమాండ్ పెరిగి, కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదు. దీనివల్ల రేట్లు పెరుగుతాయి. ప్రస్తుత ఫెస్టివ్ సీజన్‌లో డిమాండ్‌కు తగ్గట్లుగా సప్లై జరిగేలా, తద్వారా రేట్లకు కళ్లెం వేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంది. కాబట్టి, పండుగల సీజన్‌లో ప్రజలకు ద్రవ్యోల్బణం నుంచి ఉపశమనం లభించే అవకాశం ఉంది. ప్రపంచ మార్కెట్‌లోకి బియ్యాన్ని ఎక్కువగా ఎగుమతి చేసేది మన దేశమే. మన మార్కెట్‌లో పెరుగుతున్న రైస్ రేట్లను కిందకు దించడానికి, బియ్యం ఎగుమతులపై భారత ప్రభుత్వం గతంలోనే ఆంక్షలు విధించింది. ముఖ్యంగా, ఉడకబెట్టిన బియ్యంపై ఎగుమతి సుంకాన్ని 20%కు పెంచింది. ఇండియా డెసిషన్‌తో, రైస్ ఎక్కువగా తినే ఆసియాతో సహా మొత్తం ప్రపంచ మార్కెట్‌లో బియ్యం ధరలు పెరిగాయి. ప్రస్తుత పండుగల సీజన్, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని మరికొంత కాలం వరకు కంటిన్యూ చేయవచ్చు. దేశీయ మార్కెట్‌లో బియ్యం ధరల పెరుగుదలకు అడ్డుకట్ట వేయడానికి, ఈ ఏడాది జులై నెలాఖరులో, భారత ప్రభుత్వం బాయిల్డ్ రైస్‌పై 20 శాతం ఎగుమతి సుంకం విధించింది. ఈ నిర్ణయం ఈ నెల 15వ తేదీ (అక్టోబర్ 15, 2023) వరకు వర్తిస్తుంది. గడువు దగ్గర పడింది కాబట్టి, ఎగుమతి సుంకంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. భారత ప్రభుత్వం బియ్యం ఎగుమతి సుంకాన్ని 40 శాతానికి పెంచొచ్చని గతంలో వార్తలు వచ్చాయి. కొందరు ప్రభుత్వ అధికారులు ఆ వార్తల్లో నిజం లేదన్నారు. బాయిల్డ్ రైస్ ఎగుమతిపై సుంకాన్ని 40 శాతం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అయితే, 20 శాతం నుంచి తగ్గించకుండా, గడువును ఇంకా పెంచే ఛాన్స్ ఉందని క్లూ ఇచ్చారు. మన దేశంలో ఈ ఏడాది చివరి నాటికి ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, 2024లో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయి. ఎన్నికల వేళ ప్రజాగ్రహానికి గురి కాకుండా, ద్రవ్యోల్బణాన్ని అదుపు చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ పరిస్థితుల్లో, దేశీయ మార్కెట్‌లో రైస్ రేట్లను తగ్గించేందుకు ఎగుమతి సుంకాన్ని ఇంకా పెంచాలని నిర్ణయం తీసుకుంటే దాని ప్రభావం ప్రపంచంపై పడుతుంది. జులైలో 20% ఎగుమతి సుంకం విధిస్తూ భారతదేశం తీసుకున్న నిర్ణయం తర్వాత ఆసియా మార్కెట్లలో బియ్యం ధరలు 15 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరాయి. ప్రపంచంలోని చాలా ప్రాంతాల్లో విస్తరించిన ప్రతికూల వాతావరణం కూడా ఈ సంవత్సరం బియ్యం ఉత్పత్తిని ప్రభావితం చేసింది. ముఖ్యంగా వంట నూనెలు, గోధుమ పిండి, శనగ పిండి, బియ్యం, పంచదార రేట్లు పెరగకపోవచ్చు. కూరగాయల ధరలు కూడా అదుపులోనే ఉండే ఛాన్స్ ఉంది. వంట సరుకులను అక్రమంగా నిల్వ చేసి, కృత్రిమంగా రేట్లు పెంచకుండా కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించేందుకు, సరఫరాలు పెంచేందుకు కఠినంగా వ్యవహరిస్తోంది. ఎగుమతుల నిషేధం, స్టాక్ హోల్డింగ్‌పై పరిమితిని విధించడం దీనిలో భాగం. అంతేకాదు... ఫెస్టివ్ సీజన్ కోసం గోధుమలు, బియ్యం, కందిపప్పు, ఉల్లిపాయలను ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఈఅఐ) గోడౌన్ల నుంచి మార్కెట్లోకి తీసుకొచ్చింది. ఈ చర్యల ఫలితంగా సప్లైస్, రేట్లు కంట్రోల్‌లోకి వచ్చాయి. సాధారణంగా, పండుగ సీజన్ వచ్చేసరికి చక్కెర సహా కొన్ని ఆహార పదార్థాల ధరలు సామాన్యుడికి అందకుండా పరుగులు పెడుతుంటాయి. ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈసారి పరిస్థితి అలా ఉండకపోవచ్చు. ఈ పండుగ సీజన్‌లో గోధుమ పిండి, శనగపిండి, పాల ఉత్పత్తులు, వంట నూనెలు, పంచదార ధరలు స్థిరంగా ఉంటాయని అంచనా. దేశంలో చక్కెర సరఫరా తగ్గింది. కాబట్టి, దసరా నవరాత్రుల సమయంలో షుగర్ రేటు పెరగకపోయినా, తగ్గదని మాత్రం మార్కెట్ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు. ప్రభుత్వం కొత్త చక్కెర నిల్వలను మార్కెట్లోకి విడుదల చేసే అవకాశం ఉంది. దీపావళి వచ్చే నాటికి పంచదార ధర పెరిగే అవకాశం లేకపోలేదు. దీనిని కూడా అడ్డుకోవడానికి, పంచదార ఎగుమతులపై నిషేధం విధించే ఆలోచనలో ఉంది కేంద్ర ప్రభుత్వం. దీనిపై అతి త్వరలోనే ఆదేశాలు వస్తాయని గవర్నమెంట్ అఫీషియల్స్ చెప్పారు. మన దేశంలో, అక్టోబర్ 1 నుంచి షుగర్ సీజన్ ప్రారంభమైంది. గత ఐదు సంవత్సరాలతో పోలిస్తే ఈసారి రుతుపవనాలు అత్యంత బలహీనంగా ఉన్నాయి. సగటు వర్షపాతం కూడా నమోదవ్వలేదు. చాలా ప్రాంతాల్లో వర్షాలు కురవలేదు. ఫలితంగా చెరకు ఉత్పత్తి, షుగర్ ప్రొడక్షన్ తగ్గే ప్రమాదం ఉంది. ఈ రిస్క్ నుంచి దేశ ప్రజలను తప్పించడానికి, విదేశాలకు చక్కెర ఎగుమతి కాకుండా నిషేధం విధించబోతోంది. ఫలితంగా, ఆ చక్కెర మొత్తం దేశీయ మార్కెట్‌లో అందుబాటులోకి వస్తుంది. మిల్క్ ఫుడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అక్షలీ షా చెబుతున్న ప్రకారం, గత సంవత్సరం బాగా పెరిగిన పాల ఉత్పత్తుల రేట్లు ప్రస్తుతం స్థిరంగా ఉన్నాయి.

# దసరా సెలవులకు ఊరెళ్లే వారికి పోలీసు వారి విజ్ఞప్తి



కర్నూలు జిల్లా ప్రతినిధి అక్టోబర్ 13 విభారె న్యూస్. ముందు జాగ్రత్తలు పాటించాలని జిల్లా ప్రజలకు జిల్లా పోలీసు వారి విజ్ఞప్తి. మీ యొక్క విలువైన బంగారు,వెండి,నగదు ను సాధ్యమైనంత వరకు బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవాలి. మీరు మీ ఇంటికి తాళం వేసి ఊరికి వెళ్తున్నారా.! అయితే మీ సమీప పోలీసుస్టేషన్ లో సమాచారం ఇవ్వండి ... దొంగతనాలు జరగకుండా ప్రత్యేక నిఘా ఉంచుతాం. దసరా పండుగ సెలవుల నేపథ్యంలో సొంత ప్రాంతాలకు వెళ్ళే ఆయా కాలనీ,అపార్టు మెంట్ వాసులు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పోలీసు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇళ్ళల్లో బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు,డబ్బులు ఉంచవద్దని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో గానీ, లాకర్లు లేని వారు వాటిని తమ తెలిసిన వారి ఇళ్ళల్లో లేదా బంధువుల ఇళ్ళల్లో భద్రపరుచుకోవాలన్నారు. ఇళ్ళకు తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళే వారు ముందస్తుగా సమీప పోలీసు స్టేషన్ లో సమాచారం అందించాలన్నారు. దొంగతనాలు జరగకుండా గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో రాత్రి వేళ ప్రత్యేక నిఘా ఉంచుతారని జిల్లా పోలీసు అధికారులు తెలిపారు. దసరా సెలవులకు తమ స్వంత ఊర్లకు వెళ్లే వారు ఈ క్రింది సూచనలు, సలహాలను ప్రతి ఒక్కరూ పాటిస్తే మంచిదన్నారు. ఇళ్ళల్లో నగదు, బంగారు, వెండి, ఇతర విలువైన ఆభరణాలు ఉంచుకోరాదు. కొందరు తమ బ్యాగుల్లో నగదు, బంగారు, ఇతర ఆభరణాలను ఉంచుకుని బస్సుల్లో ,ఇతర వాహనాలలో ప్రయాణం చేసే సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉంది. కావున తగిన జాగ్రత్తలు పాటించాలి. ఎలక్ట్రిషియన్ల,ప్లంబర్లు, కార్పెంటర్లు, గ్యాస్ స్టవ్ రిపేర్ పేరిట అపార్ట్మెంట్ లకు వచ్చే అనుమానిత వ్యక్తులను అనుమతించ కూడదు. కాలనీలలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తిరుగుతూ వుంటే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి. లేదా డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి. వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేసుకోవాలి. ద్విచక్రవాహనాలకు తాళాలు వేయటంతో పాటు వీలైతే చక్రాలకు కూడా చైన్ లు కూడిన తాళం వేయటం మంచిది. సాధ్యమైనంతవరకు పట్టణ వాసులు తమ ఇండ్లకు సి.సి. కెమెరాలను అమర్చుకొంటే మంచిది. సీసీ కెమెరాలు అన్ లో ఉండే విధంగా చూసుకోవాలి. సెలవుల్లో ఊర్ల కు వెళుతున్న వారు ఇంటి బయట, ఇంటిలో కనీసం 1, 2 లైట్లు వేసి వుంటే మంచిది. ఇంటికి ఇరువైపులా నమ్మకమైన వారు ఉంటే మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని చెప్పి వెళ్లటం మంచిది. ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ఈ పండుగ సెలవులు ముగిసే వరకు రాత్రి సమయాల్లో గస్తీని ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చు. మీ ఆభరణాలను మెరుగు పెడతాం అని,తక్కువ రేటుకు బంగారం, వెండి / నగలను అమ్ముతాము అని ఇళ్ళ దగ్గరకు వచ్చే వారి పట్ల అప్రమత్తంగా వుండాలి. అపార్ట్మెంట్ కాంప్లెక్స్ వారు, మార్కెట్లు, ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణములలోనూ మరియు అన్ని వ్యాపార సముదాయాలలో 24లీ7 సెక్యూరిటీ గార్డ్/ వాచ్ మెన్ లను విధిగా నియమించుకోవాలని ,సిసి కెమెరాలను అమర్చుకుంటూ తగిన జాగ్రత్తలు పాటిస్తూ దొంగతనాలను అరికట్టడానికి జిల్లా ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఐపియస్ విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయాలలో డయల్ ? 100 లేదా 112 కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష.. పేద ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష





కోసిగి, అక్టోబరు13 (విభారె న్యూస్)రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పేదప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని కోసిగి ఎంపిపి లవకుశ ఈరన్న, సర్పంచ్ కుమారి అయ్యమ్మ లు అన్నారు. శుక్రవారం నాడు కోసిగిలోని ఒకటవ సచివాలయం కు సంబంధించి కోసిగి బాలుర హై స్కూల్లో సర్పంచ్ అయ్యమ్మ,ఇంఛార్జ్ సెక్రెటరీ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా 350 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న ది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఒక్కరే అని అన్నారు. ఇంటింటికి వెళ్లి అనారోగ్యంతో ఉన్న ప్రతి పేద వాడికి భరోసా కల్పిస్తూ వ్యాధి నయం అయ్యే వరకు చేయి పట్టి నడిపించడమే జగనన్న సురక్ష లక్ష్యం అన్నారు. అలాగే పేదల ఇంటి దగ్గర కే పథకాలు, ఫించన్లు, రేషన్ సరుకులు, ఇప్పుడు జగనన్న సురక్ష, ఫ్యామిలీ డాక్టర్,ఆరోగ్య శ్రీ లాంటి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఒక మోడల్ ముఖ్యమంత్రి గా నిలిచిపోయారన్నారు. వైసీపీ ప్రభుత్వం, జగనన్న అందిస్తున్న వైద్య సదుపాయం ల తో పేద ప్రజల ఆరోగ్యానికి మరింత ధీమాగా ఉంటుంది అని తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు మనోజ్ కుమార్, నజీర్ అమ్మద్, అభిరూప్, రజిత ,గైనాకాలజిట్ ప్రవళిక ఈ ఈఓపిఆర్డీ హరుం రసీద్ ఐసీడీఎస్ , ఆర్ ఐ శ్రీరాములు వైసీపీ గ్రామ నాయకులు మణిక్యరాజు మహాంతేశ్ స్వామి ఉరుకుంద ఈరన్న దేవాలయం ట్రస్ట్ బోర్డు మెంబర్ బుల్లి నరసిములు రాజేష్ వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును దూరం చేసేందుకే జగన్ రెడ్డి కుట్ర..

### తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అధునాతన వైద్యం అందించాలి....మన్నే సుబ్బారెడ్డి





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 13 నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కి నిరసనగా బాబు తో "మేము సైతం" అంటూ డోన్ లో 31వ రోజు డోన్ మండలం, గుమ్మకొండ గ్రామ టిడిపి నాయకులు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమం డోన్ మండలం టిడిపి అధ్యక్షులు సలీంద్ర శ్రీనివాసులు యాదవ్ అధ్యక్షతన డోన్ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ సంఘీభావం తెలుపి సాయంత్రం 5గంటలకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం మన్నే సుబ్బారెడ్డి మాట్లాడుతూ... ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు బనాయించి జైల్లో కనీస సౌకర్యాలు కల్పించకుండా ఇబ్బందులపాలు చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. క్రమశిక్షణ తో కూడిన ఆహార అలవాట్లు కలిగిన చంద్రబాబు ని ఆరోగ్యం పరంగా దెబ్బ కొట్టి ప్రజాక్షేత్రంలో రానివ్వకుండా ఉండేందుకు జగన్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని, దీర్ఘకాలంగా చర్మ సంబంధిత సమస్య వలన వేడి నీళ్లు అందించమని కోరగా వైసిపి ప్రభుత్వం పట్టించుకుందా...? అని అన్నారు. 40 ఏళ్ళకు పైగా రాజకీయ జీవితం , 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తిని అన్యాయంగా అరెస్ట్ చేయడమే కాకుండా, కనీస సౌకర్యాలు కల్పించకుండా చేస్తారా అని మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు నెల రోజుల్లో 5కేజీలు బరువు తగ్గడం పై ఆరోగ్యం పరంగా అందోలన కలుగుతుందని, ఆయన ఆరోగ్యం క్షీణిస్తే ఎవరిది బాధ్యత అని అన్నారు. నిన్నటి రోజు టెస్ట్ లు చేసిన డాక్టర్లు కాకుండా జైలు సూపరింటెండెంట్ హెల్త్ రిపోర్ట్ ఇవ్వడం దేనికి సాంకేతం అని అన్నారు. చంద్రబాబు నాయుడు గారిని తక్షణమే సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి చేర్పించి , ఆయన కోలుకునే వరకు ఆసుపత్రిలో ఉంచి , నిపుణుల బృందం తో చిన్న రాముడు, నాగరాజు, వెంకటరాముడు, మద్ది. ఈ కార్యక్రమంలో డోన్ నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటీ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్,సీనియర్ టిడిపి నాయకులు వెంకటనారాయణ గౌడ్, ప్యాపిలి మండలం టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, డోన్ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు ధర్మవరం మన్నే గౌతమ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ గోవిందు,పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, డోన్ మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి ఎల్ఐసి శ్రీరాములు, నియోజకవర్గ టిడిపి తెలుగుయువత కమిటీ నాయకులు కమలాపురం రామేష్, అడ్వకేట్ భాస్కర్, గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## రెండవ సారి నంద్యాల డీసీసీ అధ్యక్షులుగా లక్ష్మీ నరసింహ యాదవ్



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13:- నంద్యాల పార్లమెంటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా రెండవ సారి ఎన్నికైన జే లక్ష్మీ నరసింహ యాదవ్ ఈ విధంగా లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ వారిని గుర్తించి పదవులు ఇవ్వడం చాలా సంతోషం త్వరలోనే జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం త్వరలోనే నియమిస్తం అని పేర్కొన్నారు. 2024 లో ఆంధ్రప్రదేశ్ లో మరియు కేంద్రంలో అధికారంలోకి వచ్చే దిశగా ముందుకు వెళ్తామని పేర్కొన్నారు . ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారికి , మాజీ ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ గారికి , శ్రీమతి సోనియా గాంధీ గారికి , జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీ కెసి వేణుగోపాల్ గారికి , రాష్ట్ర పిసిసి అధ్యక్షులు శ్రీ గిడుగు రుద్రరాజు గారికి , సీడబ్ల్యు సీ మెంబర్ శ్రీ రఘువీర రెడ్డి గారికి , ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ మస్తాన్ వలి గారికి , నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు నాయకులకు ధన్యవాదములు తెలిపారు .

## దసరా మహోత్సవాలకు ఆహ్వాన పత్రిక



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13:- శుక్రవారం నాడు నంద్యాల కలెక్టర్ ఛాంబర్ లో శ్రీశైలం మహా పుణ్యక్షేత్రంలో ఈనెల 15 నుండి 24 వరకు నిర్వహించే దసరా మహోత్సవాల ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ గారికి. జేసీ టి. రాహుల్ కుమార్ రెడ్డి కి అందజేసి ఆహ్వానించిన శ్రీశైల దేవస్థానం కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజు ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు

## రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తా...

విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:- అక్టోబర్ 13 ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి, మరియు నంద్యాల జిల్లా అధ్యక్షురాలు బైరెడ్డి శబరి, స్టేట్ జనరల్ సెక్రెటరీ బిట్రా శివన్నారాయణ, నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుకుంట రమేష్ నాయుడు,మరియు జిల్లా జనరల్ సెక్రెటరీ మిత్రులు నా మీద నమ్మకంతో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమించినందుకు అధ్యక్షుల వారందరికీ హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ వారు నా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెట్టింపు ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీలో పనిచేస్తానని మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా పనిచేస్తానని తెలియజేస్తున్నానని భారతీయ జనతా పార్టీ నంద్యాల జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్డోన్ అసెంబ్లీ నియోజకవర్గం రాఘవేంద్ర చారి తెలిపారు.



# జగన్ ఆత్మరక్షణలో పడ్డారా...

రాజమండ్రి, అక్టోబరు 13, చంద్రబాబుపై ఎలాంటి కక్ష లేదు. నేను ఏపీలో లేని టైంలోనే చంద్రబాబును పోలీసులు లోపలేశారు. ఇది తాజా చంద్రబాబు అరెస్టుపై ఏపీ సీఎం జగన్ చేసిన కామెంట్స్ హాట్ టాపిక్‌గా మారాయి. మొన్నటికి మొన్న నిడదవోలులో జరిగిన బహిరంగ సభలో తీవ్ర విమర్శలు చేసిన జగన్ ఒక్కసారిగా టోన్ మార్చడానికి కారణం ఏంటీ? నిజంగా జగన్ ఆత్మరక్షణలో పడ్డారా లేకుంటే దీనికి వేరే కారణం ఏమైనా ఉందా? జగన్ రాజకీయం గమనిస్తే ప్రతి మాటలో, చేసే పని వెనుక పెద్ద ప్లానే ఉంటుంది. ఇప్పుడు చంద్రబాబు అరెస్టు విషయంలో కూడా అదే ఉందనే టాక్ వైసీపీ వర్గాల్లో బలంగా వినిపిస్తోంది. ఎన్నికలకు ఆరు నెలల ముందు చంద్రబాబు లాంటి బలమైన రాజకీయ నాయకుడిని జైలుకు పంపించేంత సాహసం చేయరు. అలా చేస్తే అవతలి వ్యక్తికి సానుభూతి వెళ్తుంది ఎన్నికల్లో తమకు దెబ్బపడుతుందని లెక్కలు వేసుకుంటారు. కానీ జగన్ పూర్తిగా భిన్నం. చంద్రబాబును ఎన్నికల టైంలోనే జైల్లో పెట్టారు. అంతే కాదు టీడీపీని అష్టదిగ్బంధనం చేశారు. ఇది జనాల్లో విస్తృతంగా చర్చకు దారి తీసింది. అయితే అరెస్టు వరకు బాగానే జరిగినప్పటికీ ఆ టైంలో కొందరు వైసీపీ లీడర్లు చేసన తప్పిదం మరింత చర్చనీయాంశమైంది. చంద్రబాబును అరెస్టు చేసిన తర్వాత మంత్రి రోజా సహా చాలా మంది వైసీపీ లీడర్లు బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకున్నారు. చంద్రబాబు అరెస్టుపై కామెంట్స్ చేశారు. చంద్రబాబు అరెస్టు టైంలో వైసీపీ లీడర్లు చేసిన అతి వల్ల పార్టీకి కొంత డ్యామేజీ జరిగిందని జగన్ గ్రహించారు. క్షేత్రస్థాయిలో దీనిపై నెగటివ్ ఫీడ్ బ్యాక్ రావడంతో వైసీపీ అలర్ట్ అయింది. చంద్రబాబు అరెస్టుపై కొంతమంది నాయకులే స్పందించాలని స్పష్టం చేసింది అధిష్ఠానం. జగన్ లండన్ నుంచి వచ్చిన తర్వాత పార్టీ నేతలకు క్లాస్ తీసుకున్నారని తెలుస్తోంది. చంద్రబాబు అరెస్టు పార్టీకి ఏం సంబంధమని నిలదీసినట్టు సమాచారం. ఇలా పార్టీ పరంగ జరిగి డ్యామేజీని కంట్రోల్ చేసేందుకు చంద్రబాబు అరెస్టుతో తమకు ఎలాంటి సంబంధంలేదని చట్టం తన పని తాను చేసుకుంటుందనే లైన్‌లో జగన్ మాట్లాడారు. తాను ఇండియాలో లేనప్పుడే చంద్రబాబు అరెస్టు జరిగిందని ఆయన ఎక్కడ ఉన్నా పెద్దగా ఒరిగేదేమీ లేదన్నట్టు మాట్లాడారు. ఆయన వల్ల తమకు పార్టీకి వచ్చే నష్టమేమీ లేదన్నట్టు కామెంట్ చేశారు. దీనిపై టీడీపీ నేతలు మాత్రం మరో కోణంలో విశ్లేషిస్తున్నారు. చంద్రబాబు అరెస్టుతో ప్రజల్లో సానుభూతి పెరిగిందని అందుకే జగన్ స్వరం మార్చారని విమర్శిస్తున్నారు. నిడదవోలు సభలో స్కాంస్టార్ అంటూ ఆరోపణలు చేసిన వ్యక్తి పార్టీ సమావేశంలో మాత్రం బాబుపై పగలేదంటూ కామెంట్ చేశారని గుర్తు చేస్తున్నారు. జగన్ చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రంలో శాంతిభద్రతలపై సామాన్యులకు అనుమానం వస్తోందని ఆరోపిస్తున్నారు. చంద్రబాబు నాయుడు అరెస్ట్ పై ఏపీ సీఐడీ జగన్ కు కనీస సమాచారం ఇవ్వలేదా అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. 33 రోజులుగా మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు రాజమండ్రి కేంద్ర కారాగారంలో ఉన్నారు. ఆయన వేసుకున్న బెయిల్ పిటషన్లు, క్వాష్ పిటిషన్లు రాష్ట్ర కోర్టుల్లో తిరస్కరణ గురయ్యాయి. అయితే చంద్రబాబుకు వ్యతిరేకంగా ఆధారాలు ప్రభుత్వం, ఏపీ సీఐడీ చూపించలేకపోయిందని అందుకే ఇప్పుడు జగన్ యూ టర్న్ తీసుకున్నారని టీడీపీ విమర్శిస్తోంది.

# దళారులకే కాసులు కురిపిస్తున్న చినీ

అనంతపురం, అక్టోబరు 13, తీపి పెంచాల్సిన చీనీ పంట ఈసారి రైతులకు చేదు తినిపిస్తుంది. ప్రస్తుతం పంటకు ధర లేకపోవడంతో రైతుల బతుకులు దుర్భరంగా మారాయి. గత మే నెల తర్వాత ధరలు పెరుగుదల కనిపించడంతో ఆశలు రేకెత్తించిన క్రమంగా తగ్గుతూ రావడంతో నష్టాలే మిగులుతున్నాయి. ఏడాది చీనీ రైతులకు సుమారు 500 కోట్లకు పైగా నష్టం వాటిలికినట్లు అంచనా వేస్తున్నారు.అనంతపురం జిల్లా వ్యాప్తంగా సుమారు 40 మండలాల్లో 44వేల హెక్టాల విస్తీర్ణంలో చీనీ పంటను రైతులు సాగు చేశారు. వ్యవసాయ పంటలు దారుణంగా దెబ్బతీస్తుండంతో ఇటీవల కాలంలో ఉద్యాన పంతులపై రైతులు దృష్టి సారిస్తున్నారు. అనంతపురం జిల్లా రైతులు ఈ సంవత్సరం చినీ పంట నష్టంతో నిండా మునిగారు. తీవ్ర వర్షాభావ పరిస్థితులతో పంట పూర్తిగా దెబ్బతినింది. దేశంలోనే అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన చినీ పంటను అనంతపురం జిల్లాలో పండిస్తారు. ఈసంవత్సరం చీని పంట చేతికి వచ్చేసరికి ధరలు లేకపోవడంతో రైతులు దిక్కుతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. మరోవైపు మార్కెట్ యార్డులో దళారులు, వ్యాపారులు డబుల్ సూట్.. పర్సంటేజ్ లతో రైతులను దోపిడీ చేస్తున్నారు. బయట మాత్రం అంత బాగుంటుందని చెప్తున్నా అధికారులు క్షేత్రస్థాయిలో మాత్రం అవి ఏవి కనిపించటం లేదు. ప్రతి ఏటా సుమారు ఒకటన్ను 60 వేల నుంచి 90 వేల వరకు ధర పలికేది. ప్రస్తుతం 20 వేలకు మించి ధర ముందుకు సాగడం లేదు.దేశంలోనే రుచికరమైన చీని పంటను అనంతపురం జిల్లాలో సాగు చేస్తారు. సుమారు లక్షల ఎకరాల్లో ఈ పంట సాగు అవుతుంది. ఏటా మంచి దిగుబడులు వచ్చి మార్కెట్లో అదే స్థాయిలో ధరలు ఉండేవి. ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులకు తోడు పంట సరిగా రాకపోవడం ఇతర పరిస్థితి వల్ల మార్కెట్లో ధరలు పూర్తిగా పతనమయ్యాయి. రైతులు ఎంతో కష్టపడి సాగు చేస్తే అమ్మకానికి వచ్చే ముందు దళారులు వ్యాపారులు రైతు కష్టాన్ని దోచేస్తున్నారు. నాణ్యమైన ఒకటో రకం కాయలు గరిష్టంగా 20000 కనిష్టంగా 16000 అమ్ముడుపోతున్నాయి. ఒక ఎకరాకు సుమారు లక్ష రూపాయలు వరకు సాగుకు ఖర్చు అవుతుందని రైతులు చెబుతున్నారు. ఆరుగాలం పంటను కాపాడుకొని కష్టపడి పండిస్తే పండించిన పంటను దళారులు వ్యాపారులు దోచేస్తున్నారని రైతులు వాపోతున్నారు. పంటను సాగు చేయాలంటే గతంలో కంటే సాగు పెట్టుబడి చాలా పెరిగిందని మందులు ఎరువులు అధిక ధరలు పెరిగాయని వీటితో సాగు ధరలు ఎక్కువ కావడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నామన్నారు.అన్ని భరించి పండించిన పంటను మార్కెట్కు తరలిస్తే అక్కడ వ్యాపారులు దళారులు ఒక్కటై తమ పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకుండా చేస్తున్నారన్నారు. అన్నిచోట్ల బహిరంగ వేలంలో చిని కాయలను వేలం వేస్తుంటే అనంతపురంలో మాత్రం అందరూ ఒకే రింగై తక్కువ రేటుకు పాడుతున్నారు. అందులోనూ టన్నుకు 200 కేజీల సూట్ తీసివేయతున్నారు మరియు 10 శాతం కమిషన్ కూడా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు సంక్షేమ ప్రభుత్వంగా చెప్పుకునే ప్రభుత్వం రైతులకు సరైన గిట్టుబాటు ధరలను కల్పించి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధరలను స్థిరకరించి అవసరమైతే పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది.

# ఉద్యోగులకు విశాఖలో ఫ్రీ ఎకామిడేషన్....

విశాఖపట్టణం, అక్టోబరు13, ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో అధికార యంత్రాంగాన్ని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం రెడీ అవుతోంది. విజయదశమి నుంచి సీఎం క్యాంప్ ఆఫీస్ విశాఖలోనే ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాజధాని తరలింపు అనే పేరు లేకుండా ఉత్తరాంధ్ర అభివృద్ధి అని కలరింగ్ ఇస్తోంది. ఉత్తరాంధ్ర వెనుకబాటుతనం పేరుతో అధికారులు తరచూ అక్కడికి వెళ్లాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి సాకుతో సీనియర్ అధికారులు, శాఖాధిపతులు అక్కడికి రావాలని ఉత్తర్వులో పేర్కొంది. అధికారులు విశాఖలో ఉండేందుకు ట్రాన్సిట్ వసతి కోసం కమిటీ వేసింది. మంత్రులు, సీనియర్ అధికారులు అక్కడ ఉండేందుకు వసతి ఏర్పాట్లు చేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. సీఎంకు సహాయపడేందుకు మిగతా అధికారులు కూడా విశాఖలో ఉండేలా ఏర్పాట్లకు కమిటీ నియమించింది. పాలనా రాజధాని విశాఖకు తరలివెళ్తుండటంతో, వెనుకబడిన తమ సంగతేంటని రాయలసీమ వాసులు ప్రశ్నిస్తున్నారు. ఉద్యోగులకు కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యం గడువును వచ్చే జూన్ 26వ తేదీ వరకు పొడిగించింది. ఉద్యోగుల వివరాలు సేకరించే పనిలో ప్రభుత్వం నిమగ్నమైంది. వసతి పొడిగింపుపై సెప్టెంబర్‌లోనే రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగులకు కల్పిస్తున్న ఉచిత వసతి సౌకర్యం పొడిగించిన వెనుక మతలబు ఉందని కొందరు ఉద్యోగులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఉచిత వసతి సౌకర్యానికి ఒప్పుకుంటే, అమరావతి నుంచి వైజాగ్ వెళ్లేందుకు అంగీకరించినట్లేనని చెబుతున్నారు. ఉచిత సౌకర్యాన్ని ఎందుకు పొడిగించారో డైరెక్ట్ చెప్పకుండా దొడ్డిదారిలో వివరాలు సేకరిస్తోందని ప్రభుత్వంపై కొందరు ఉద్యోగులు మండిపడుతున్నారు. ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనం, వామపక్ష తీవ్రవాదం, గిరిజనులు ఎక్కువగా ఉండటం వంటి కారణాలతో, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నీతి ఆయోగ్ సూచించింది. ఉత్తరాంధ్ర అభివృద్ధి సమీక్షల కోసం సీఎం జగన్ విశాఖలో బస చేయాల్సి ఉన్నందున క్యాంప్ ఆఫీసు, బస గుర్తింపు కోసం కమిటీని ఏర్పాటు చేసింది. పురపాలక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ రావత్ , సాధారణ పరిపాలన శాఖ మానవ వనరుల విభాగం కార్యదర్శులతో కూడిన కమిటీని నియమించింది. ఏపీ పునర్విభజన చట్టంలో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పని చేస్తుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంత అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును సీఎం సమీక్షించాల్సి ఉందని, దీని కోసం ముఖ్యమంత్రి జగన్ విశాఖలో ఉండాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం తెలిపింది. జీవో 2015 సీఎస్ జవహర్‌రెడ్డి విడుదల చేశారు. హైదరాబాద్ నుంచి అమరావతికి వచ్చిన ఉద్యోగుల ఉచిత వసతి వివరాలు సేకరిస్తోంది. ఉచిత వసతి పొందే ఉద్యోగుల పూర్తి వివరాలు పంపించాలని అన్ని ప్రభుత్వ శాఖల హెచ్‌వోడీలకు సాధారణ పరిపాలన శాఖ నోట్ పంపింది. సచివాలయం, శాసనసభ, రాజ్‌భవన్, హైకోర్టు ఉద్యోగులు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని హెచ్‌వోడీ కార్యాలయాల్లో ఉద్యోగుల వివరాలు సేకరిస్తోంది. ముందుగా అత్యవసరంగా ఉద్యోగుల ఐడీ నకళ్లు పంపించాలని హెచ్‌వోడీలకు ఆదేశాలు జారీ చేసింది. 2023 జూన్ నుంచి 2024 జూన్ వరకూ ఉచిత వసతి, ట్రాన్సిట్ వసతి సదుపాయాలను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిదేళ్లుగా విజయవాడ, గుంటూరు నగరాల్లోని వేర్వేరు ప్రాంతాల్లో కేటాయించిన వసతి సదుపాయాలను పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సచివాలయం, హెచ్‌వోడీలు, హైకోర్టు, రాజ్ భవన్ ఉద్యోగులకు ఈ వసతి సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోంది.

# కర్నూలు లో బెట్టింగ్ రాయుళ్లు

కర్నూలు, అక్టోబరు 13, ప్రస్తుతం యువతకు ప్రపంచ కప్ క్రికెట్ ఫీవర్ అంటుకుంది. ఇదే అదునుగా, కొంతమంది బెట్టింగ్ రాయుళ్లు అమాయకులను బెట్టింగ్ రొంపిలోకి లాగుతున్నారు. ఒకప్పుడు కేవలం పట్టణాలకు మాత్రమే పరిమితవగా, పల్లెలకు సైతం పాకింది. బెట్టింగ్ కు కావాల్సిన ఆర్థిక వనరులు లేకపోయినా, అప్పులు చేసి మరీ బెట్టింగ్ లో పాల్గొంటున్నారు. చివరకు డబ్బంతా పోగొట్టుకుని అప్పులపాలై వ్యసనాలకు బానిసలౌతున్నారు.ఉమ్మడి కర్నూలు జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. స్మార్ట్ ఫోన్ల రాకతో తారాస్థాయికి చేరుకుంది. తెల్లారితే చాలు యువత ఏ రోజు ఏ మ్యాచ్ ఉందని, ఏఏ జట్లపై బెట్టు వెస్తే డబ్బులొస్తాయో ఊహించుకుని గ్రూపులుగా బెట్టింగులు వేస్తున్నారు. రాత్రి మ్యాచ్ ముగిసే వరకు మద్యం సేవిస్తూ, టెన్షన్ పడుతూ మరీ స్మార్టు ఫోన్లకు అతుక్కుపోతున్నారు. ప్రస్తుతం విద్యార్థులు కళాశాలలకు వెళ్లినా, కళాశాలల నుంచి ఇళ్లకు తిరిగొచ్చినా ఎక్కడికెళ్లకుండా ఇళ్లు, మైదాన ప్రాంతాల్లోని చెట్లు, పాఠశాలల చెంతకు చేరుకుని బెట్టింగులు వేసుకుంటూ యువత దారి తప్పుతోంది. ఆన్ లైన్ యాప్ లలో రుణాలు తీసుకొని మరీ, బెట్టింగ్ కాస్తున్నారు. చివరకు అప్పులపాలై కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక అటు అప్పు తీర్చే మార్గం కనబడక ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు అనేకం ఉన్నాయి.ఉమ్మడి కర్నూలు జిల్లాలో జోరందుకున్న క్రికెట్ బెట్టింగులపై పోలీసులు నిఘా ఉంచారు. గతేడాది కర్నూలు, నంద్యాల, ఆదోని, ఆలూరు, ఎమ్మిగనూరు, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు వంటి ప్రధాన కేంద్రాల్లో ఐపీఎల్ సీజన్‌లో ఆన్ లైన్‌లో క్రికెట్ బెట్టింగులకు పాల్పడే వారిని గుర్తించి మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని అరెస్టులు చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. అంతేకాకుండా నిందితుల నుంచి భారీ ఎత్తున నగదు స్వాధీనం చేసుకున్నారు. అది కూడా పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు మాత్రమే దాడులు చేసి నిందితులను పట్టుకోగలిగారు. అంటే ఈ క్రికెట్ బెట్టింగ్ మాఫియా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎంతలా వేళ్లూనుకుందో అర్థం చేసుకోవచ్చు. బెట్టింగ్ మాఫియా తమ కార్యకలాపాలను చాలా పకడ్బందీగా నిర్వహిస్తోంది.

# ఏప్రిల్ ను తలపిస్తున్న అక్టోబరు

విజయవాడ, అక్టోబరు 13,ఈ ఏడాదిలో మరో వేసవి తెలుగు రాష్ట్రాల ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఉదయం 7 గంటల నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. మాములుగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతలు ఇప్పుడు నమోదవుతుండడంతో జనాలు మాడిపోతున్నారు. కానీ గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ వర్షాకాలంలో తెలుగు రాష్ట్రాల్లో ఎండలు నమోదవుతున్నాయి. ఈసారి వానాకాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పగటి ఉష్ణోగ్రతలే కాకుండా రాత్రి ఉష్ణోగ్రతలు కూడా రోజురోజుకు పెరుగుతుండడంతో ఉక్కపోత తప్పడం లేదు. ఉదయం 7గంటల నుంచే భానుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. సాయంత్రం 5 దాటిన తరువాత కూడా ఎండ తీవ్రత కనిపిస్తోంది. సాధారణంగా ఆగస్టు నుంచి నవంబర్ నెల ఆఖరి వరకు వర్షాలు కురుస్తాయి. నైరుతి రుతు పవనాలు నిష్క్రమించినా చల్లదనం కొనసాగుతుంది. కానీ ఈ ఏడాది పరిస్థితి తలకిందులైంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు విచిత్ర వాతావరణం కనిపిస్తుంది. చాలాచోట్ల నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు, భరించలేని ఉక్కపోత ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి.కోస్తా తీరప్రాంతాల్లో అయితే ఉక్కపోత ఊకిరి బిక్కిరి చేస్తోంది. కొన్ని చోట్ల అయితే బయటకు రావాలంటేనే జనం ఎండవేడికి భయపడిపోతున్నారు. బుధవారం ఏపీలో చాలాచోట్ల 35 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్ర నమోదైంది. గుంటూరు 37, కాకినాడ, కడప కర్నూలు నెల్లూరు ఒంగోలు విజయనగరం విశాఖపట్నం 36 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సాధారణం కంటే ఒకటి రెండు డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని విశాఖ తుఫాను హెచ్చరికల కేంద్రం డైరెక్టర్ సునంద తెలిపారుఇటు తెలంగాణలోనూ అదే పరిస్థితి కనిపిస్తోంది. ఖమ్మంలో 37 డిగ్రీలు, రామగుండంలో 35 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అంటే ఈ స్థాయి ఉష్ణోగ్రతలు మండు వేసవిలో నమోదవుతుంటాయి. కానీ ఈసారి వానాకాలంలో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవుతన్నట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి ఎల్ వీ రావు వెల్లడించారు. నైరుతి రుతుపవనాల తిరోగమనం చాలా మందగించడంతోనూ, అలాగే వాయువ్య దశగా ఎక్కువగా గాలులు రావడం కారణంగా వాతావరణం వేడెక్కిందని వాతావరణ శాఖ చెప్తోంది. ఎండలు పెర గడానికి కూడా ఎక్కువగా రుతుపవనాలు మందగమనం, ఎల్నినో ప్రభావం.. తిరోగమన దిశలో మందగమనమే కారణం అని వాతావరణ శాఖ అధికారి వెల్లడించారు. ఇదే పరిస్థితి మరికొన్ని రోజులు ఉంటుందని వివరించారు. రుతుపవనాల సీజన్లో వేడి పెరగడానికి కారణాలు సర్వసాధారణమే అని తెలిపారు.సాధారణంగా వాయువ్య ప్రాంతంలో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. దీని వల్ల ఆ ప్రాంతం నుంచి వీచే గాలులు వేడిని తీసుకొస్తాయని, ఆ వీచే గాలుల్లో అధిక ఉష్ణోగ్రతలు ఉంటాయని వివరించారు. దీని వల్ల గాలిలో తేమ కూడా తగ్గిపోయి పొడి వాతావరణం ఏర్పడుతుందిని, ఫలితంగా ఉక్కపోత ఉంటుందని వివరించారు. తెలుగు రాష్ట్రాల్లో ఈనెల 18 వరకు ఇవే వాతావరణ పరిస్థితులు ఉండవచ్చని వాతావరణ నిపుణులు తెలిపారు. ఆ తరువాత ద్రోణి, ఉపరితల ఆవర్తనం వంటివి వచ్చే అవకాశాలున్నాయని వెల్లడించారు. దీని వల్ల కొన్ని ప్రాంతాల్లో మళ్లీ వానలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.



# దొరబాబుకు తొలి వైసీపీ టిక్కెట్

కాకినాడ, అక్టోబరు 13,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తొలిసారి ఎమ్మెల్యే అభ్యర్థిని ప్రకటించారు. పెద్దాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా దొరబాబు పేరును ఆయన పేర్కొన్నారు. సామర్లకోటలో పేదలకు ఇళ్లను పంపిణీ చేసిన అనంతరం జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. దొరబాబు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బాగా కష్టపడుతున్నారని జగన్ అన్నారు. ఆయన నియోజకవర్గం అభివృద్ధి కోసం అడిగిన నిధులన్నింటినీ తాను మంజూరు చేస్తానని తెలిపారు.మీరంతా ఆశీర్వదిస్తే దొరబాబు ఎమ్మెల్యే అవుతారని ఆయన అన్నారు. కానీ దత్తపుత్రుడి మాదిరిగా నియోజకవర్గంలో పట్టించుకోకుండా వదిలి పెట్టరని జగన్ ప్రజలకు హామీ ఇచ్చారు. దొరబాబును ఆశీర్వదించి వైసీపీకి మద్దతు ఇవ్వాలని జగన్ కోరారు. గత ప్రభుత్వంలో ఉన్న బడ్జెట్‌తోనే ఇప్పుడు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్ అని అన్నారు. ప్రతి గ్రామంలో పర్యటిస్తూ దొరబాబు సమస్యలను పరిష్కరిస్తున్నారని అన్నారు.పెళ్లిళ్ల వివాహ వ్యవస్థపై దత్తపుత్రుడికి నమ్మకం లేదన్నారు. దోపిడీ దొంగల ముఠా అంతా ఏకమై వస్తుందన్నారు. దొరబాబును గెలిపిస్తే ఇక్కడే ఉండి ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ముందుంటాడని తాను మాట ఇస్తున్నానని జగన్ అన్నారు. విపక్షాల ఫేస్ చూస్తే స్కాంలు, జగన్ మొహం చూస్తే స్కీంలు గుర్తొస్తాయని అన్నారు. ప్రతి ఇంట్లో మంచి జరిగిందని భావిస్తేనే తనకు, తన ప్రభుత్వానికి అండగా నిలవలాంటూ జగన్ పిలుపు నిచ్చారు. దొరబాబు నియోజకవర్గం కోసం అడిగిన మరికొన్ని నిధులను కూడా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.



# చిన్నమ్మ ట్రోల్....

విజయువాడ, అక్టోబరు 13, భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలిగా బాధ్యతలను చేపట్టిన ఎన్టీఆర్ కుమార్తె పురంద్రీశ్వరి పై సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తే?న్నారు. బీజేపీలో ఉంటూ టీడీపీ పక్షాన నిలుస్తున్నారంటూ కామెంట్స్ పెడుతున్నారు. పురంద్రీశ్వరి తొలి నుంచి టీడీపీకి అనుకూలంగా ఉన్నారని, చంద్రబాబును జైలు నుంచి బయటకు తీసుకొచ్చే ప్రయత్నాలు ఆమె చేయడమేంటని ప్రశ్నిస్తున్నారు. నిన్న లోకేష్ అమిత్ షాతో నమావేశముయునప్పు?డు పురంద్రీశ్వరి కూడా అక్కడ ఉన్న విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు పొత్తుల ప్రకటన.. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీ కలసి పోటీ చేసేందుకు సిద్ధమయ్యాయి. బీజేపీ ఇంత వరకూ తన స్టాండ్ ను ప్రకటించలేదు. అయితే కొన్ని స్థానాలన్నైనా దక్కించుకోవాలన్నా, దక్షిణాదిన పార్టీ బలం పెంచుకోవాలన్నా టీడీపీ, జనసేన కూటమితో చేరాలన్న డిమాండ్ రాష్ట్ర స్థాయి నేతల నుంచి ఎక్కువగా వినిపిస్తుంది. సోము వీర్రాజు పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైసీపీపై కొంత సానుకూలంగా ఉండేవారన్న విమర్శలను ఆయన ఎదుర్కొన్నారు. ఇప్పుడుపురంద్రీశ్వరి పక్కా టీడీపీ అంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. పురంద్రీశ్వరి అధ్యక్ష బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి అధికార పార్టీపై విరుచుకుపడుతున్నారు. ఆమె ఇటీవల సీబీఐ విచారణను కూడా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మద్యం విక్రయాలపై సీబీఐ విచారణ జరపాలంటూ ఆమె అమిత్ షాను కూడా కోరినట్లు వార్తలు వచ్చాయి. దీంతో పాటు లోకేష్ తో కలసి అమిత్ షాను కలవడంపై సొంత పార్టీ నేతలే కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఏపీ బీజేపీలో తొలినుంచి రెండు వర్గాలున్నాయి. ఒకటి టీడీపీ అనుకూల వర్గం కాగా, మరొకటి వ్యతిరేక వర్గం. టీడీపీ వల్లనే ఏపీలో పార్టీ ఇప్పటి వరకూ ఎదగలేకపోయిందన్న వాదనను ఇప్పటి వరకూ వినిపించిన నాయకుల సంఖ్య క్రమంగా తగ్గుతుంది.



## కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి

### 16 న కలెక్టరేట్ ఎదురుగా ధర్నాను విజయవంతం చేయాలి



పెద్దకడబూరు అక్టోబరు 13 ( విభారె న్యూస్) పెద్దకడుబూరు మండలంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ సిపిఐ మండల కార్యదర్శి వీరేష్ మాట్లాడుతూ×అక్టోబర్16వ తేదీనాడు కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, కరువు సహాయకచర్యలుచేపట్టాలని,పంటవేసి నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలని కోరుతూ సిపిఐ,ఏ.పీ.రైతు సంఘం ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ ముందు మహాధర్నా నిర్వహించాలని నిర్ణయించడంజరిగింది. ఈ ధర్నాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు కామ్రేడ్,పి.రామచంద్రయ్య గారు పాల్గొంటారు. ఖరీఫ్ సీజన్లో వేసిన ప్రధాన పంటలన్ని వర్షాలు కురవకపోవడంతోపూర్తిగాఎండిపోయిరైతులుతీవ్రంగానష్టపోయారు. అయినప్పటికీ ప్రభుత్వం, జిల్లా ప్రజా ప్రతినిధులు కరువు జిల్లాగా ప్రకటించకుండా,నిర్లక్ష్యం చేస్తున్నది. కరువు జిల్లాగా ప్రకటించడానికి ప్రభుత్వం మీద ఒత్తిడి చేయడానికి అక్టోబర్16వ తేదీ సోమవారం నాడు జరుగు మహాధర్నాకు అన్ని ప్రాంతాల నుండిఎక్కువమందితోవిజయవంతంచేయాలని పార్టీ కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం పేదలకు వరం



పెద్దకడబూరు అక్టోబరు 13 ( విభారె న్యూస్) పెద్దకడబూరు మండలంలోని గవిగట్టులో గ్రామ సర్పంచ్ నాగరాజు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసారు వైయస్సార్ సిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేదలకు వరంలాంటిది , జగనన్న ఆరోగ్య సురక్ష ప్రోగ్రాం జరిగింది. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా గ్రామంలోని ప్రజలకు 9 రకాలైన వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైతే ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు గవిగట్టు గ్రామంలో ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి పౌష్టికాహార వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహారం స్టాల్ ను వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, తహసీల్దార్ వీరేంద్ర గౌడ్ పరిశీలించారు. గర్భిణీలు, బాలింతలకు పోషకాలతో కూడిన పౌష్టికాహారం చాలా అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై సిపి నాయకులు కార్యకర్తలు అంగన్ వాడీ అయాలు వాలింటర్స్ పాల్గొన్నారు

## 21వ వార్డులో బాబుతో నేను కార్యక్రమం.

ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 13 విభారె న్యూస్:–స్థానిక 21 వ వార్డులో తెదేపా కౌన్సిలర్ దయాసాగర్, వార్డ్ ఇంచార్జ్ హుస్సేన్ పీరా ఇంటింటికి వెళ్లి బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డు ప్రజలతో మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు పై రాష్ట్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలును వివరించారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొంది చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవి చేపడతారని పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి పాటుపడతారని తెలిపారు.



## బహుజనులకు రాజ్యాధికారమే బిఎస్పి లక్ష్యం

## బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్ బాలయ్య





"గోనెగండ్ల అక్టోబర్ 13 విభారె న్యూస్ ప్రతినిధి :-× బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజన సమాజ్ పార్టీ కృషి చేస్తుందని అందుకు బహుజనులందరూ కలిసికట్టుగా బహుజన సమాజ్ పార్టీని బలపరచాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బాలయ్య ఆర్ జె మల్లికల్ ,రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు . స్థానిక కూరగాయల మార్కెట్ సర్కిల్ నందు బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు కోడుమూరు నియోజకవర్గ ఇన్చార్జి జైరాజ్ అధ్యక్షతన బహుజన గర్జన సభను నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పుడు నుండి 75 సంవత్సరాలుగా 45 సంవత్సరాలు రెడ్లు మరో 25 సంవత్సరాలు కమ్మ అగ్రకుల సామాజిక వర్గానికి చెందినవారు ముఖ్యమంత్రులుగా రాజ్యాధికారం చేపట్టారన్నారు బహుజనులకు ఎటువంటి రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయలేదని జనాభా ప్రాతిపదిగిన జనాభా సంఖ్యను బట్టి రాజ్యాధికారంలో వాటాను ఇవ్వకుండా కేవలం వాళ్లకు అనుచరులుగా మాత్రమే బహుజనులను వాడుకున్నారని ఆరోపించారు 2024 ఎన్నికల్లో కోడుమూరు నియోజకవర్గం నుండి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని ఏనుగు గుర్తుపై ఓటు వేసి అభ్యర్థిమెజార్టీతో గెలిపించడం ద్వారా రాజ్యాధికారంలో బహుజనుల యొక్క ఆత్మ గౌరవాన్ని నిలుపుకోవాలని బహుజనులకు వారు పిలుపునిచ్చారు మాన్యశ్రీ కాన్షిరామ్ గారు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓటు హక్కు ద్వారా నా బడుగు బలహీన వర్గాల ప్రజలు రాజులవుతారు అని అంబేద్కర్ కన్న కలలను సా కారం చేస్తూ మాన్యశ్రీ కాన్షిరామ్ గారు ఉత్తరప్రదేశ్లో బడుగు బలహీన వర్గాల ప్రజలను ఎమ్మెల్యేలను ఎంపీలను చేయడమే కాకుండా నాలుగుసార్లు దళిత శ్రీ అయినటువంటి కుమారి మాయవతిని ముఖ్యమంత్రిని చేయడం ద్వారా రాజ్యాధికారానికి బహుజనులు ఎటువంటి వెనకడుగు వేసే ప్రసక్తి లేదని రుజువు చేయడం జరిగిందన్నారు కావున కోడు మూరు ప్రజలు కూడా రాబోయే ఎన్నికలలో తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా ఏనుగు గుర్తుకు ఓటు వేసి కాన్సిరాం సార్ అంబేద్కర్ గారి ఆలోచన విధానాలను అమలు చేయడం ద్వారా బడుగు బలహీన వర్గాల వారిని అసె ంబ్లీకి పంపించే ఆలోచనతో ఏనుగు గుర్తుపై ఓటు వేసి బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిని రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తారని ఆశిస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎంలక్ష్మీనారాయణ జిల్లా సీనియర్ ఇంచార్జ్ నాయకులు వనమన్న జిల్లా ప్రధాన కార్యదర్శి డి ఎర్రన్న అరుణ్ కుమార్ సామేలు చంద్రన్న వై మల్లికార్జున గుడిపాడు సుంకన్న ఎద్దుల నాగేష్ కోడుమూరు అసెంబ్లీ అధ్యక్షులు బోయ రవికుమార్ కర్నూలు ఎమ్మిగనూరు ఆదోని ఆలూరు పత్తికొండ అసెంబ్లీ అధ్యక్షులు మధుకర్ ప్రేమ రాజ్ మధు శేఖర్ రామలింగయ్య నాగరాజులతోపాటు కోడుమూరు అసెంబ్లీ నాయకులు చిన్న గిడ్డయ్య ఆదోని అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు హామీాలు ఆశిక్ సునీలు అరవిందు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య పనులపై నిర్లక్ష్యం వద్దు

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13:–. స్థానిక పట్టణంలో శుక్రవారం నాడు నంద్యాల మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి తో కలసి 37-6-22-16-వార్డుల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణను డ్రైనేజీ క్లీనింగ్ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పారిశుధ్య పనుల పై ఎక్కడ ఆలసత్వం ప్రదర్శించవద్దని సిబ్బంది కి సూచించారు. అనంతరం శానిటేషన్ మస్టర్ పాయింట్స్ ను తనిఖీ చేశారు . ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మినారాయణ. శివ ప్రసాద్ రెడ్డి. మున్సిపల్ సిబ్బంది . సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మిగనూరుకు చేరిన శౌర్య జాగరణ యాత్ర



ఎమ్మిగనూరు అక్టోబర్ 13 విభారె న్యూస్.విశ్వహిందూ పరిషత భజరంగదళ్ ఆధ్వర్యంలో గత నెల 30న మొదలుపెట్టిన శౌర్య జాగరణ యాత్ర శుక్రవారం ఉదయం ఎమ్మిగనూరు చేరింది. పట్టణంలోని శ్రీ అయ్యప్పస్వామి ఆలయం నుంచి వైఎస్సార్ కూడలి,సోమప్ప కూడలి, ట్యాంక్ బండ్ రోడ్,శ్రీనివాస్ టాకీస్ కూడలి మీదుగా మార్కెట్ యార్డ్ వరకు ఈ యాత్ర సాగింది. విశ్వ హిందూ పరిషత్, భజరంగదళ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ దేశంలోని హిందువులను ఏకతాటిపైకి తీసుకురావడం,సనాతన ధర్మాన్ని కాపాడడం ఈ యాత్ర ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా నాయకులు హనుమంతు,ధర్మగుణ, మండల నాయకులు మురళీకృష్ణ, శ్రీనివాసులు,రాము,జట్టప్ప,గిరి,బీజేపీ నియోజకవర్గ బాధ్యులు కె.ఆర్ మురహరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం స్కూల్లో ముందస్తు విజయదశమి వేడుకలు.

ఎమ్మిగనూరు అక్టోబర్ 13 విభారె న్యూస్.పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో శనివారము ప్రిన్సిపాల్ మాచాని కవిత ఆధ్వర్యంలో ముందస్తు విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో అమ్మవారి ప్రతిమను ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భాష్యం స్కూల్ సీఈవో బెల్లంకొండ అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం దసరా పండగను పురస్కరించుకొని ముందుగా పాఠశాలలో వేడుకలు జరుగుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. దసరా నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని చెప్పారు. విద్యార్థులకు విద్యతోపాటు పండుగల విశేషాలను తెలియజేయాలన్నారు. విద్యార్థినిలు దుర్గాదేవి వేషధారణలో ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు దసరా శుభాకాంక్షలు సిఈఓ బెల్లంకొండ అనిల్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగం చేస్తూ మరణించిన ఉద్యోగుల పిల్లలకు కౌన్సిలింగ్.

కర్నూలు అక్టోబర్ 13 విభారె న్యూస్.ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేయుచూ, తేది: 01.01.2020 నుండి చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు తేది: 17.10.2023 (మంగళవారం)న ఉదయం 10.00 గంటలకు, కర్నూలు కలెక్టరు ఆఫీసునందు కౌన్సిలింగ్ జరుగును. కావున,కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన, ఏపీఎస్ఆర్టీసీ లో పనిచేయుచూ,తేది: 01.01.2020 నుండి చనిపోయిన ఉద్యోగుల జీవిత భాగస్వామి లేదా పిల్లలు, గతంలో తమ తమ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేసుకున్నవారు, సంబంధిత సర్టిఫికెట్లు తీసుకొని, తేది: 17.10.2023 (మంగళవారం) న ఉదయం 10.00 గంటలకు, కర్నూలు కలెక్టరు ఆఫీసు నందు హాజరు కావలెనని కోరడమైనది.

## ప్రభుత్వాసుపత్రిలో అన్నదాన కార్యక్రమం...





విభారే న్యూస్ డోన్ ప్రతినిధి:– అక్టోబర్ 13 మహాలయ పక్షాల సందర్భంగా శుక్రవారం నాడు డోన్ పట్టణానికి చెందిన కూరగాయల వ్యాపారి దళవాయి కుళ్లాయప్ప కుమారుడు దళవాయి వెంకటేష్ మహాలయ పక్షాల సందర్భంగా స్వర్గస్తులైన తమ కుటుంబ పితృ దేవతలైన దళవాయి హనుమంత రెడ్డి, దళవాయి కిష్టమ్మ, దళవాయి కృష్ణ, దళవాయి వెంకటేశ్వర్లు, దళవాయి వరలక్ష్మి, లక్ష్మిదేవిల జ్ఞాపకార్థం స్ఫూర్తి సేవా సమితి ఆధ్వర్యంలో డోన్ ప్రభుత్వ ఆసుపత్రి నందు తమ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేయించి గర్భిణీల, బాలింతల, వైద్యం కోసం వచ్చిన పల్లె ప్రజల ఆకలి తీర్చారు.తమ పెద్దల జ్ఞాపకార్థం ఆసుపత్రిలో అన్నదానం చేయించిన దాతలు దళవాయి వెంకటేష్ కి వారి కుటుంబ సభ్యులకు స్ఫూర్తి సభ్యులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళవాయి కుళ్లాయప్ప కుటుంబ సభ్యులు, స్ఫూర్తి సభ్యులు మధు, యోగ, ఆటో మధు తదితరులు పాల్గొన్నారు

## గాంధీ చౌక్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఎమ్మెల్యే శిల్పా



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13 :–నంద్యాల పట్టణం గాంధీ చౌక్ లో వెలసిన శ్రీ హాజరత్ సయ్యద్ గులాబ్ షా వలి రఫాయి అహమ్మది రహమాతుల్లాయి అలైవారి గంధం మహోత్సవం కార్యక్రమం లో పాల్గొన్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన దర్గా కమిటీ సభ్యులు, ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ప్రజా ప్రతినిదులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### ఏఐటీయూసీ నాయకుల వినతి



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి అక్టోబర్ 13 :–నంద్యాల జిల్లా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో శుక్రవారం మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా కు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య మాట్లాడుతూ నంద్యాల మున్సిపల్ పరిధిలో కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు , అలాగేచనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబంలో ఉన్న ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు ,అలాగే చనిపోయిన వారికి ఎక్స్గ్రేషియా ఇవ్వాలని ,అలాగే కాంట్రాక్ట్ కార్మికులకు రెగ్యులర్ కార్మికుల వలెసబ్బులు, కొబ్బరినూనె, చెప్పులు, సూసు, బ్లౌజులు ఇవన్నీ ఇవ్వాలన్నారు.కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ,ఇవ్వాలని, అలాగే సుప్రీంకోర్టు నిబంధన ప్రకారం 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలనిడిమాండ్ చేశారు.అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలని చేసింతవరకు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరంతరం పోరాడుతామని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలోఏఐటియుసిజిల్లా ఉపాధ్యక్షులు కే ప్రసాదు,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి శివ బాలక్రిష్ణ,పట్టణ కార్యదర్శిడి శ్రీనివాసులుఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్టౌన్ అధ్యక్ష కార్యదర్శులురంజిత్, ప్రతాపు,శివ రాముడు,మస్తాన్. మంగమ్మ తదితరులు పాల్గొన్నారు

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**